ఎంఈవోకు వినతి పత్రం సమర్పిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

'మధ్యాహ్న' కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చందుర్తి, మార్చి 21: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం యూనియన్ ఆధ్వర్యంలో ఎంఈఓ వినయ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా కార్మికుల బతుకులు మాత్రం మారడం లేదని, తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. సెంట్రలైజ్డ్ విధానం ద్వారా పాఠశాల వంట కార్యక్రమాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. మెస్ చార్జీలు పెంచి, వంట సామగ్రిని ప్రభుత్వమే అందించి కార్మికులను ఆదుకోవాలని కోరారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Adicharla Saikrishna, S/o. Kanakaiah, Aged 42 Yrs, Occ: Business, R/o. 5-3-47, Pathipaka Nagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The open plot No. 35, in Sy.No. 207, Area: 150 sq.yds eqt to 126 Sq.Mtrs, situated at Locality Tippapuram (PN) Village, Vemulawada Mandal, Rajanna Sircilla Dist.

Bounded by:

North: open plot no. 37 of others
South: 30'-0" feet wide road
East: open plot no. 36 of others
West: open plot no. 19 of M. Hanmandlu

Sd/- **R. Jagadishwer Rao,** Advocate
Nizamabad. Cell No: 98480 94409.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Samarla Balamani, W/o. Anjaiah, Aged 39 Yrs, Occ: Business, R/o. 4-12/1, Ankusapoor, H/o Thadoor v/o Thangallapalli M/d, Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The open place, Area: 121 sq.yds, in Sy.No. 446, situated at Near H.No. 4-6-164 of Ambedkarnagar locality of sircilla town & mandal, Rajanna Sircilla Dist.

Bounded by:

North: open place of Akunoori Sripal
South: open place of Gangu Srinivas
East: 9' Road
West: open place of Arra Devaiah

Sd/- **R. Jagadishwer Rao,** Advocate
Nizamabad. Cell No: 98480 94409.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★శ్రీ ఆగస్త్య విద్యాసంస్థలో పనిచేయుటకు టీచర్స్ కావలెను. అడ్రస్: చైతన్య యువజన సంఘం, భగత్‌నగర్, KNR. ఇంటర్వ్యూ తేది: 23-3-25 న, Cell: 89777 35985/89777 35989.
NTK-0000

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ చర్యలు

- ఈ సీజన్‌లో 2.50లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు అంచనా
- సెంటర్లలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలి
- అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్

కలెక్టరేట్, మార్చి 20: జిల్లాలో ఈ యాసంగిలో పండిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ పేర్కొన్నారు. గురువారం సమీకృత కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో 2024-25 యాసంగి ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమీక్షించారు. వరి కోతల వివరాలు, గన్నీ సంచుల లభ్యత, వరి సాగు విస్తీర్ణం, రైతుల సంఖ్య, పంట దిగుబడి, రైస్ మిల్లులు తరలింపు మొదలైన వివరాలను కొనుగోలు కేంద్రాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందనే అంచనా ఉందని, వీటి కొనుగోలుకు అవసరమైన కొనుగోలు కేంద్రాల తుది జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏ నెలలో ఎంత దిగుబడి కేంద్రాలకు వస్తుందో మండలాల వారీగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. ఈ సారి వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల కేంద్రాలను తగ్గించి, ఐకేపీ కేంద్రాల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. ఆకస్మిక వర్షాలు పడే అవకాశం ఉన్నందున సెంటర్ల వద్ద టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్ల పూర్తి సమాచారాన్ని అందజేయాలని పౌరసరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జి అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని తెలిపారు. సమావేశంలో డీఎం సివిల్ సప్లై అధికారి రజిత, డీసీఎస్‌వో వసంత లక్ష్మి, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, అదనపు డీఆర్డీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంకెల గారడీ బడ్జెట్

సిరిసిల్ల రూరల్, మార్చి 20: రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీ అని, ప్రజల ఆశలను వమ్ము చేసిందని తంగళ్లపల్లి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న విమర్శించారు. గురువారం తంగళ్లపల్లిలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నూతన డైరీని ఆవిష్కరించి, విలేకరులతో మాట్లాడారు. బడ్జెట్లో సామాన్య ప్రజలకు మొండిచేయి చూపారని, ఆరు గ్యారంటీలను అమలును గాలికి వదిలేశారని ఆరోపించారు. ఇప్పటికే రైతు భరోసాను తగ్గించి, ఎకరానికి రూ.12వేలు చేశారని, రైతు బీమా ఊసేలేదన్నారు. సిరిసిల్లకు ఇంటిగ్రేటెడ్ స్కూలు ఎందుకు మంజూరు చేయించలేకపోయారని ప్రశ్నించిన ఆయన, మంజూరు చేసిన వాటికి బడ్జెట్ కూడా అరకొర నిధులే వెచ్చించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి, విప్ అది శ్రీనివాస్ సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ప్రత్యేకంగా చొరవ తీసుకొని, ఇప్పటి కైన ఇంటిగ్రేటెడ్ స్కూల్ తీసుకురావాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ఎంపీపీ పడిగెల మానస, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ వెంకట రమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, పడిగెల రాజు, బండి జగన్, ఫ్యాక్స్ మాజీ చైర్మన్ ఉమ్మారెడ్డి సత్యనారాయణ రెడ్డి, కోడం సంధ్యారాణి, అబ్బాడీ అనిల్ కుమార్ రెడ్డి, నవీన్ రెడ్డి, గుండు ప్రేమ్ కుమార్, అవధూత మహేందర్, కృష్ణ, మిట్ట పల్లి జవహర్ రెడ్డి, శ్రీకాంత్, కుర్మా రాజయ్య ఉన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

సిరిసిల్ల రూరల్, మార్చి 20: తంగళ్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఆర్టీఐ చట్టం కింద చేసిన దరఖాస్తుకు అధికారులు తప్పుడు సమాచారం అందించారని తంగళ్లపల్లి మండల తాడూరు మాజీ సర్పంచ్ గుర్రం రాజలింగం గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు గురువారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తాడూరు రెవెన్యూ గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూముల సమాచారం కోసం సర్వే నంబర్లతో దరఖాస్తు చేస్తే, కొన్ని నంబర్లు లేకుండానే సమాచారం అందించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై అధికారులను అడిగితే మళ్లీ దరఖాస్తు చేస్తే పరిశీలించి సమాచారం ఇస్తామని చెబుతున్నారని, దీనిపై తగిన విచారణ చేసి, చర్యలు తీసుకోవాలని, సర్వే నంబర్ 515లో ప్రభుత్వ భూమిని కాపాడాలని ఫిర్యాదులో కోరినట్లు వెల్లడించారు.

పెండింగ్ జీతాలు చెల్లించాలి

ముస్తాబాద్, మార్చి 20: తమ పెండింగ్ జీతాలు చెల్లించాలని మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులు గురువారం నిరసన తెలిపారు. ప్రతి రోజు గ్రామ పరిశుభ్రతకు పాటుపడుతున్న తమను ఇబ్బంది పెట్టవద్దని, జీతాలు వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పల్నాటి బాబు, కార్మికులు పోశరాములు, లక్ష్మణ్, స్వరూప, రేణుక, రాజవ్వ, శ్రీను, సత్తయ్య, రాజయ్య, రంజాన్ పాల్గొన్నారు.

వస్త్రపరిశ్రమకు అన్యాయం

ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న సీఐటీయూ నేతలు

రాజన్న సిరిసిల్ల, మార్చి 20 (నమస్తే తెలంగాణ) : బడ్జెట్ నిధుల కేటాయింపులో వస్త్రపరిశ్రమకు తీవ్ర అన్యాయం జరిగిందని సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. యూనియన్ అధ్యక్షుడు కోడం రమణ ఆధ్వర్యంలో గురువారం సిరిసిల్ల నేతన్న విగ్రహం వద్ద నేతన్నలు ఆందోళన చేశారు. వస్త్ర పరిశ్రమకు ₹2వేల కోట్లు కేటాయించాలన్న డిమాండ్‌తో ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ వస్త్ర పరిశ్రమకు బడ్జెట్‌లో ₹371కోట్లు కేటాయించడం అన్యాయమని మండిపడ్డారు. బడ్జెట్‌ను సవరించాలని, లేదంటే సీఐటీయూ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు అన్నల్‌దాస్ గణేశ్, నక్క దేవదాస్, వార్పిన్ యూనియన్ అధ్యక్షుడు సిరిమల్ల సత్యం, వైపని వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కుమ్మరి కుంట కిషన్, జిందం కమలాకర్, సబ్బని చంద్రకాంత్, బూట్ల వెంకటేశ్వర్లు, గడ్డం రాజశేకర్, బింగి సంపత్, చింతకింది సదన్, పోచమల్లు, ప్రభాకర్, దత్తు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోండి

కలెక్టరేట్, మార్చి 20: జిల్లాలో 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్‌వీ రాధాబాయి సూచించారు. గురువారం సిరిసిల్లలోని ఆర్డీవో కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై, మాట్లాడారు. కొత్తగా ఓటరు నమోదు చేసుకొనే వారు, తప్పుల సవరణ చేసుకొనే వారు, డబుల్ ఓటరు నమోదు సవరణ, స్థల మార్పిడి, చనిపోయిన వారి ఓటు తొలగింపునకు ఫాం-6, 7, 8 ఉపయోగించాల్సి ఉంటుందని తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ గజభీంకార్ రాజన్న, బీజేపీ నాగుల శ్రీనివాస్, సీపీఐఎం కోడం రమణ, కాంగ్రెస్ బీ సంపత్, టీడీపీ టీ శేఖర్, బీఎస్పీ రమేశ్, ఏఐఎంఐఎం ఎం.ఎ.సలీం పాల్గొన్నారు.

బడ్జెట్లో బీసీలను అన్యాయం

ముస్తాబాద్, మార్చి 20: కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి మండిపడ్డారు. రూ.3,04,965 కోట్ల బడ్జెట్లో 56 శాతం ఉన్న బీసీలకు 3.6 శాతం బడ్జెటా?, ఇదెక్కడి సామాజిక న్యాయమని దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు రూ.20వేల కోట్లు కేటాయిస్తామని ప్రకటించిన కాంగ్రెస్, చేతల్లోకి వచ్చేసరికి విస్మరిస్తుందని ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు.

క్రీడలతో యువతకు మంచి భవిష్యత్

- వేములవాడ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- ధర్మారంలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

క్రీడాకారులతో చల్మెడ లక్ష్మీనరసింహారావు

కోనరావుపేట, మార్చి 20: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని, యువత మంచి భవిష్యత్‌ను నిర్మించుకోవచ్చని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సూచించారు. ధర్మారం గ్రామంలో కొలనూర్ సింగిల్ విండో డైరెక్టర్ పొట్లపల్లి సత్యనారాయణరావు తన తల్లి దండ్రులు రాజేశ్వర్‌రావు, వజ్రమ్మ స్మారకార్థం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీని నేతలతో కలిసి టాస్ వేసి ప్రారంభించారు. టోర్నీలో 20 క్రికెట్ జట్లు పాల్గొనగా, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. యువకులతో కలిసి కాసేపు ఉత్సాహంగా బ్యాటింగ్ చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువకులు చాలా మంది దేశం తరపున క్రీడల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడ సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో చైర్మన్లు సంకినేని రామ్మోహన్‌రావు నర్సయ్య, పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ చెన్నమనేని శ్రీకుమార్, మాజీ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షుడు గోపు పర్శరాములు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సీనియర్ నేత కుటుంబానికి పరామర్శ

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మందాల శ్రీనివాస్ తండ్రి మల్లయ్య ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానూభూతి వ్యక్తం చేశారు.

అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- రుద్రంగిలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

చెక్కును అందజేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి, మార్చి 20: అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 35 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేసి, ఆయన మాట్లాడారు. నిరుపేద కుటుంబాల ఆడబిడ్డల వివాహానికి కల్యాణలక్ష్మి సాయంతో ఎంతో భరోసా కల్పిస్తున్నట్లు చెప్పారు. బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలపడం సంతోషంగా ఉందన్నారు. మాదిగ ఉపకులాల కోసం ఎస్సీ వర్గీకరణ ఉపయోగపడుతుందన్నారు. రుద్రంగిలో ప్రజా సమస్యల పరిష్కరించడంతోపాటు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఇక్కడ మార్కెట్ కమిటీ చెర్మెన్ చెలుకల తిరుపతి, తాసీల్దార్ శ్రీలత, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు తర్రె మనోహర్, మోహన్‌రెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, గడ్డం శ్రీనివాస్, లింగారెడ్డి, అభిలాష్, యాదయ్య, లచ్చిరెడ్డి, గండి నారాయణ, గంగాధర్, గంగారాజం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మూడోసారి ఎవరూ రాలే

- రాజన్న ఆలయ తలనీలాల సేకరణ టెండర్లకు స్పందన కరువు

వేములవాడ రాజన్న ఆలయంలోని కళ్యాణకట్ట

వేములవాడ, మార్చి 20: రాజన్న ఆలయంలో భక్తులు సమర్పించే తలనీలాల సేకరణకు మూడోసారి కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాలేదు. 2025-27 రెండు సంవత్సరాల హక్కులకు గురువారం నిర్వహించిన బహిరంగ వేలం, టెండర్‌కు స్పందన కరువైంది. గడిచిన 2023-25 రెండు ఆర్థిక సంవత్సరాలకు గాను హక్కులను రూ.19 కోట్ల 8వేలకు ఆంధ్రప్రదేశ్ హిందూపురంలోని సుమిత్ ఎంటర్‌ప్రైజెస్ అనే సంస్థ దక్కించుకున్న విషయం తెలిసిందే. అయితే కొంతకాలంగా డిమాండ్ తగ్గిందని, అంతర్జాతీయంగా మార్కెట్ లేనందున తమకు గిట్టుబాటు కావడం లేదంటూ సదరు సంస్థ ఇప్పటికే రూ.7 కోట్ల రూపాయలు స్వామివారికి బకాయి పడింది. అయితే వచ్చే నెల 12న సదరు సంస్థ గడువు ముగుస్తున్న నేపథ్యంలో మూడు నెలల ముందు నుంచే తలనీలాల సేకరణ కోసం టెండర్లు నిర్వహిస్తున్నారు. విస్తృత ప్రచారం కూడా చేశారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విస్తృత ప్రకటనలు చేస్తూ ఆన్‌లైన్ ద్వారా టెండర్లు వేసుకునే వెసులుబాటు కల్పించారు. ఈ క్రమంలో గత జనవరి 11న, ఫిబ్రవరి 4న రెండుసార్లు టెండర్లు ఆహ్వానించినా ఎవరు ముందుకు రాలేదు. మూడోసారి గురువారం కూడా ఎవరూ ఆసక్తి చూపలేదు. యాదాద్రి, కొండగట్టు ఆలయాల్లోనూ తలనీలాల సేకరణ కోసం ఎవరు ముందుకు రావడంలేదని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రాజన్న ఆలయ తలనీలాల సేకరణ టెండర్ల విషయంలో గతంలో మాదిరి మూడు రాష్ట్రాల్లో టెండర్ల కోసం ప్రకటనలు చేస్తామని ఈవో వినోద్ రెడ్డి తెలిపారు. అయితే ఉన్న టెండర్ విలువలో రూ.6 నుంచి రూ.7కోట్లు తగ్గిస్తే తీసుకునేందుకు కాంట్రాక్టర్లు సుముఖంగా ఉన్నట్లు సమాచారం.

సిరిసిల్ల చేనేత కళ అద్భుతం

- వెల్ది హరిప్రసాద్‌కు మిస్ వరల్డ్ ప్రశంస

చీరను బహూకరించిన తర్వాత క్రిస్టినాతో వెల్ది హరిప్రసాద్

సిరిసిల్ల టౌన్, మార్చి 20: సిరిసిల్ల చేనేత కళ అద్భుతమని మిస్ వరల్డ్ క్రిస్టినా ప్రశంసించారు. 2025 మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ అతిథ్యమిస్తున్న నేపథ్యంలో 2024 మిస్ వరల్డ్ పోటీల్లో విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ అందాల బామ క్రిస్టినా గురువారం హైదరాబాద్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సిరిసిల్లకు చెందిన చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ ఆమెను కలిసి, తాను తయారు చేసిన అగ్గి పెట్టెలో ఇమిడే చీరను బహూకరించి సన్మానించారు. చీరను చూసి క్రిస్టినా అబ్బురపడ్డారు. హరిప్రసాద్‌ను అభినందించారు.

నూతన తహసీల్దార్ల బాధ్యతలు స్వీకరణ

వేములవాడ రూరల్/ కోనరావుపేట/ గంభీరావుపేట/ వీర్నపల్లి, మార్చి 20: జిల్లాలో పలు మండలాలకు బదిలీపై వచ్చిన తహసీల్దార్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. వేములవాడ తహసీల్దార్‌గా విజయ్‌ప్రకాశ్‌రావు, రూరల్ తహసీల్దార్‌గా అబుబాకర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. వేములవాడ తహసీల్దార్‌గా పనిచేసిన మహేశ్ సిరిసిల్లకు బదిలీ కాగా, వేములవాడ రూరల్ తహసీల్దార్ ఎల్లారెడ్డిపేటకు బదిలీ అయ్యారు. కోనరావుపేట తహసీల్దార్‌గా వరలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన విజయ్‌ప్రకాశ్‌రావు వేములవాడకు బదిలీ కాగా, ఆర్డీవో కార్యాలయంలో డీటీవో విధులు నిర్వర్తించిన వరలక్ష్మి కోనరావుపేట తహసీల్దార్‌గా వచ్చారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్‌కు డిప్యూటీ తహసీల్దార్ ఎల్సాని ప్రవీణ్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. గంభీరావుపేట తహసీల్దార్ మారుతీరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన తహసీల్దార్ భూపతి వేములవాడ దేవస్థాన అధికారిగా బదిలీ కాగా, వీర్ణపల్లిలో విధులు నిర్వర్తించిన మారుతిరెడ్డి గంభీరావుపేటకు వచ్చారు. వీర్నపల్లి తహసీల్దార్‌గా ముక్తర్‌పాషా బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

వేములవాడ, మార్చి 20: వేములవాడ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోర్టుకు వచ్చే కక్షిదారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, సీనియర్ సివిల్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, విద్యాసాగర్ రావు, గడ్డం సత్యనారాయణ రెడ్డి, గోగికారి శ్రీనివాస్, పెంట రాజు, నక్క దివాకర్, బీమా మహేశ్, గొంటి శంకర్, మాదాసు దేవయ్య, రేగుల రాజ్ కుమార్, బొడ్డు గంగరాజు తదితరులున్నారు.

శుద్ధ జలకేంద్రం ఏర్పాటు

కోనరావుపేట, మార్చి 20: ధర్మారం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం మంచినీటి శుద్ధ జలకేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంఈవో మురళీనాయక్ పేర్కొన్నారు. భారత్ ఫౌండేషన్‌తో పాటు తన సొంత ఖర్చులతో యంత్రాలను కొనుగోలు చేసి పాఠశాలలో బిగించినట్లు తెలిపారు. ఎంఈవో మురళీనాయక్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

కంటి దవాఖానలో తనిఖీ

బోయినపల్లి, (వేములవాడ) మార్చి 20: కొదురుపాక కంటి దవాఖానలో డాక్టర్ సంపత్ కుమార్ గురువారం తనిఖీలు చేపట్టారు. కలెక్టర్, జిల్లా వైద్యాధికారి సూచన మేరకు స్కానింగ్ సెంటర్లను పరిశీలిస్తున్నామని చెప్పారు. కంటి పరీక్షల ఏ స్కాన్, బీ స్కాన్ వివరాలను ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లు చెప్పారు. దవాఖాన నిర్వహణ, వైద్యుల వివరాలు, స్కానింగ్ సర్టిఫికెట్లను కూడా పరిశీలించినట్లు తెలిపారు. ఇక్కడ డిప్యూటీ డీఈఎంవో రాజ్ కుమార్, బాలయ్య, మహేశ్ ఉన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

వేములవాడ రూరల్, మార్చి 20: అగ్రహారం శివారులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ దాదాపు 25 నుంచి 30 ఏండ్ల మధ్య వయస్సు గల మగ వ్యక్తి చనిపోయి ఉన్నాడని, అతను డార్క్ బ్లూ కలర్ నిక్కర్ ధరించి, కొద్దిగా బట్టగుండు, కుడి కాలుకు కడియం కలిగి ఉన్నట్లు చెప్పారు. ఎవరికైనా వివరాలు తెలిసినా, గుర్తుపట్టినా వేములవాడ పోలీస్‌స్టేషన్‌కు లేదా 100కి కాల్ చేయాలని సూచించారు.

మగ్గం వర్క్స్ రిఫ్రెష్‌మెంట్ శిక్షణ

ఎల్లారెడ్డిపేట, మార్చి 20: స్త్రీశక్తి భవనంలో స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాబార్డ్ సహకారంతో అందించిన మగ్గం వర్క్స్ శిక్షణ పొందిన వారికి రెండ్రోజుల రిఫ్రెష్‌మెంట్ శిక్షణ అందించారు. స్వయం ఉపాధికి మగ్గం వర్క్స్ ఉపయోగపడుతుందని నాబార్డ్ డీడీఎం దిలీప్ చంద్ర తెలిపారు. ఇక్కడ స్పందన ఫౌండేషన్ ప్రతినిధి శోభారెడ్డి, ఏపీఎం మల్లేశం తదితరులు ఉన్నారు.

క్షయ వ్యాధి నివారణపై అవగాహన

గంభీరావుపేట, మార్చి 20: లింగన్న పీహెచ్‌సీ పరిధిలోని గంభీరావుపేట, లింగన్నపేట, నర్మాల, కొత్తపల్లి, ముచ్చర్ల ఉప కేంద్రాలలో సిబ్బందికి క్షయ వ్యాధి నివారణ చర్యలపై గురువారం ప్రోగ్రాం జిల్లా అధికారి శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ప్రపంచంలో అత్యధికంగా భారత దేశంలోనే కేసులు నమోదవుతున్నాయని, మరణాల సంఖ్య అధికంగా ఉందన్నారు. ఇక్కడ వైద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డి, సీహెచ్ఓ రమేశ్, సూపర్ వైజర్లు మహిపాల్, అమరావతి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అమాయక మహిళ లే టార్గెట్!

- జ్యోతిష్యం పూజల పేరుతో వల
- మత్తుమందుతో పైశాచికత్వం
- అనుపురానికి చెందిన బాబు స్వామి అరెస్ట్
- ఉమ్మడి వరంగల్, మెదక్ జిల్లాలో ఘటనలు

బాబు స్వామి అరెస్టు చూపుతున్న మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్

వేములవాడ, మార్చి 20: పూజల